డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన కల్పించండి

- కలెక్టర్ యం.హరినారాయణన్

విశాలాంధ్ర - చిత్తూరు డీజిల్ బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణ బ్యాంకర్లను ఆదేహించారు.ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లా నాబార్డు రుణప్రణాళిక రూ. 10,367.57 కోట్లతో రూపొందించినట్లు తెలిపారు.బుధవారం జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు నాబార్డు రూపొందించిన రుణప్రణాళికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ ఈ ప్రణాళిక జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పాటు ను అందించాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విస్తృతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో పిన్, పాస్ వర్డ్, సీవీవీల గోప్యత పాటించాలన్నారు. బ్యాంకింగ్ యాప్ లు, మొబైల్,

ఇంటర్నెట్ బ్యాంక్, డిజిటల్ సేవలపై అన్నీ బ్యాంకుల ఆద్వార్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా మేనేజర్ సునిల్, ఎ.యస్.యన్ ప్రసాద్ ఛైర్మన్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్,కిశోర్ రెడ్డి రీజనల్ మేనేజర్ యస్ బి ఐ, రాజేశ్ డి జెడ్ యం ఇండియన్ బ్యాంక్, లిల్లీ క్యాథరీన్ జీయం, డి సి సి బి, నాగరాజు కెనరా బ్యాంక్, శ్రీనివాస రావు యస్ బి ఐ, యూనియన్ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్, శ్రీనివాసన్, ఇండియన్ బ్యాంక్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - తిరుపతి : అద్భుతమైన సీరియల్స్ , సూపర్ హిట్ కార్యక్రమాలు, సినిమాలతో ఆకట్టుకునే జీ తెలుగులో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుందన్నారు . టీవీ స్టార్స్ లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి , శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారని, అంతేకా కుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్ లు ఉన్నాయన్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు , జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్‌బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. రెండో భాగం జనవరి 15 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుందని, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయన్నారు.ప్రేక్షకుల్లానే , ఆమె కూడా టీవీ స్టార్స్ యొక్క పర్ఫార్మెన్స్ లువీక్షించారని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్ ను రెండు టీమ్లుగా విభజిం చారని, ఈ రెండు టీమ్లకు హరిత , అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారన్నారు. ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ఫార్మెన్సు ,ఆటలు,కుండ పగులగొట్టడం , సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలు తో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదని తెలిపారు.

వేడుకగా శ్రీ త్యాగరాజ స్వామి తృతీయ ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పానగల్ శ్రీ పొన్నాలమ్మ దేవస్థానం సత్రం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి తృతీయ ఆరాధన మహోత్సవం మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి పూజా కార్యక్రమం అనంతరం ఎనిమిది గంటలకు శ్రీ త్యాగరాజు స్వామి పటం ఊరేగింపు జరిగింది. ఉదయం 10 గంటలకు పాకరాపేట వాస్తవులు నాదస్వర విద్వాన్ బికే శివ నారాయణ బృందం, డోల్ విద్వాన్ మల్ల వెంకటేశ్వర్లు బృందంచే గొప్ప నాదస్వర కచేరి నిర్వహించారు. కచేరికి సంగీత విద్వాంసులు నాయి బ్రాహ్మణ సోదరులు సంగీత అభిమానులు అందరూ వచ్చి శ్రీ త్యాగరాజు స్వామి కృతులు ఆలపించారు. ఈ కార్యక్రమం జయప్రదం చేసినందుకు కమిటీ సభ్యులను, నాయి బ్రాహ్మణ సోదరులను ప్రెసిడెంట్ మహేంద్ర, సెక్రెటరీ వెంకట ముని, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్ లు అభినందనలు తెలిపారు.

పింఛన్లు తొలగించి ప్రాణాలు తీస్తున్నారు : గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గ ప్రాంతంలో ఏకాంబరం కుప్పం పింఛను తొలగించి సచివాలయం చుట్టూ తిరిగి మనోవేదనతో మానసిక ఒత్తిడికి గురై మృతిచెందిన నగరి మున్సిపాలిటీ ఏకాంబర కుప్పం కు చెందిన ఎం.రామస్వామి (87) కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడిన నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ వైసీపీ పాలనలో ఏరోజు ఎవరి పింఛన్లు తీసేస్తారో అని ఆందోళన చెందు తున్నారు పనికిమాలిన నిబంధనలు పెట్టి పేద ప్రజల పింఛన్లు నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ వారికడుపుకొడుతున్నారు.రామస్వామి మృతికు ప్రభుత్వమే కారణం..బాధిత కుటుంబం ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వైసీపీ పాలనలో ఇష్టారీతిన కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు పెంచేస్తున్నారు ఈ ప్రభుత్వం ఇంటికి పోవడం, తెలుగుదేశం రావడం ఖాయం..అధికారంలోకి వచ్చాక తొలగించిన పింఛన్లు, రేషన్ కార్డులు పునరుద్ధరణ చేస్తాం..ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఈ.ఎన్.శ్రీనివాసన్, పెరుమాళ్, నీలమేఘం,రజనీకాంత్, కరుణ,మాణిక్యం వాసు, నటరాజన్, దయాలన్,శేఖర్,జయవేలు,అన్సారీలు తదితరులు పాల్గొన్నారు.

వర్మ గారూ...! కులాల కుంపటి రాజేయవద్దు

- కాపు,బలిజ సంక్షేమ సంఘం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీలో అధికారంలోకి రావడానికి గత ఎన్నికలలో వైసీపీ చేసిన పలు పాప కర్మలలో భాగస్వామి అయిన రామ్ గోపాల్ వర్మ అనే తిరుగుబోతు, రాష్ట్రంలోని పలువురు ప్రముఖుల కులాలను కించపరుస్తూ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాపు, బలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కాసరం రమేష్, వజ్రం కిషోర్ చెప్పారు. ఈ మేరకు వారు బుధవారం శ్రీకాళహస్తిలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వారివారి దేశాలలోని రాజ్యాంగాలను అనుసరించి అక్కడి ప్రజలు చట్టాలకు లోబడి తమతమ హక్కులను అనుభవించడం అనేది లోక విదితం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధినేత జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనా కార్యక్రమాలను చీకటి జీవోలతో అదుపు చేయాలనుకుంటున్న తుగ్లక్ నిర్ణయాలకు మద్దతుగా ప్రచారం చేసే బేవార్స్ రామ్ గోపాల్ వర్మ తన తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అధికార వైసీపీ చేస్తున్న అరాచకాలను అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీల అధినేతలుగా అటు చంద్రబాబు నాయుడు, ఇటు పవన్ కళ్యాణ్ ఒకరికొకరు సహకార ధోరణిలో ముందుకు వెళ్ళడాన్ని చూసి జీర్ణించుకోలేక జగన్ అండ్ కో చేస్తున్న అనైతిక చర్యలలో భాగమే వర్మ విమర్శలని ఆరోపించారు. వైసీపీ చేస్తున్న అరాచక చర్యలకు చరమగీతం పాడేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఇతర రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు మరియు ప్రజాస్వామ్య వాదులు ముందుకు రావాలని సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు, బలిజ సంక్షేమ సంఘం నాయకులు డి.వి.నారాయణ, వెంకటరమణ, సుబ్బారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని నమ్మి ఓట్లేసిన ప్రజలకు ఇదేమి ఖర్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రజలకు మంచి చేస్తాడని వైసిపి ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిని నమ్మి ఓట్లేసిన ప్రజలకు ఇదేమి ఖర్మ అంటూ టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణం నందు 35 వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం వార్డు నాయకులు ఈశ్వర్ రెడ్డి, దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారు పడుతున్న బాధలను తెలుసుకున్నారు. వైసిపి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల నెత్తిన శఠగోపం పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రజలు తెలుసుకున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి గట్టి గుణపాఠం చెప్పేలా టిడిపి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దసరాధ ఆచారి, తిరుపతి పార్లమెంట్ నాయకులు క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్, ప్రకాష్ నాయుడు, షాకీర్ ఆలీ, కాసారం రమేష్, కదరా బాషా, యమ్ యస్ రెడ్డి, వజ్రం కిషోర్, రామచంద్రయ్య, అర్ముగాం, నారాయణ, మురళి, ప్రతాప్, భాస్కర్ గౌడ్, మునిరజ యాదవ్, ఆనంద్ గౌడ్, రమణ, మోహన్ గౌడ్,ముని కుమార్, శ్రీలక్ష్మి, ఊహ, సునీమా, జయశ్రీ,కృష్ణమ నాయుడు, నారాయణ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఐటియు జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని సీఐటీయూ 17వ జాతీయ మహాసభలు బెంగళూరులో ఈనెల 18 నుంచి 22 వరకు జరుగుతున్న సందర్భంగా పుత్తూరులో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆటో స్టాండ్ లో జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ 1970లో సిఐటియు సంఘం ఏర్పడి ఉద్యోగ, కార్మిక కర్షక అనేక సమస్యలపై వంటివారికి అండగా నిలిచినది సిఐటి యు సంఘం కొనియాడారు. కార్మిక సమస్యల పైన అనేక పోరాటాలు చేసి కార్మికుల అండగా విజయం సాధించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి కార్మికుల పొట్ట కొట్టే చట్టాలను తీసుకురావడం దారుణం అన్నారు గత బ్రిటిష్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వంనాలుగు లేబర్ కోడ్లుగా కాలరాస్తున్నారాని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సమస్య ల పైన ఈనెల 18వ తేదీ నుంచి 22 వరకు బెంగళూరులో జరుగుతున్నటువంటి జాతీయ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు అందుకోసం జరుగుతున్నటువంటి మహాసభలకు ఉద్యోగ కార్మిక లందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాసిన్ భాష, పురుషోత్తం, ఏ విజయ్, రమేష్, కంద స్వామి, ఎస్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఉద్యోగి ఇంటిలో చోరీ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : టీటీడీ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అలిపిరి పోలీస్‌ల కథనం మేరకు సుబ్బారెడ్డి నగర్ లో నివాసంతున్న టీటీడీలో ఏఈగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం ఉద్యోగ నిమిత్తం తిరుమల కి వెలగ, భార్య స్విమ్స్‌లో ఉద్యోగం నిమిత్తం ఉదయం 9 గంటలకు వెళ్ళగా.భార్యాభర్తలు ఇరువురు తిరిగి రాగా ఇంట్లో బీరువా పగలగొట్టి ఉన్న, బట్టలు చెల్లాచెదురుగా పడి ఉండడం చూసి వెంటనే 100కు డయల్ చేసినట్లు తెలిపారు. బంగారు ఆభరణాలన్నీ బీరువాలో ఒకే చోట ఉంచక, వేరొక చోట దాయడంతో...కొంత మేరకు నగలు అపహరణకు గురి కావడంతో కుటుంబ యాజమానులు ఊపిరి పీల్చుకున్నరు.ఇందులో 50 గ్రాములు బంగారం, రెండు కేజీల వెండి అపహరణకు గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు అలిపిరి ఎస్సై చిన్న రెడ్డప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జీవో నంబర్ 1ను వెనక్కి తీసుకోవాలి

- సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రతిపక్షాలు, ప్రజా, ఉద్యోగసంఘాల గొంతునొక్కేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవో నంబర్ 1ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు డిమాండ్ చేశారు. తిరుపతి యశోదానగర్‌లోని ఎంబి భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ చేసే తప్పులను ప్రశ్నిస్తే జీవో తీసుకొచ్చి నోరు మూయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో జగన్ పాల నలో కార్మికులు, రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోయేలా ఉందన్నారు. ప్రజాప్రయోజనాలను గాలికొదిలి ఏకపక్షంగా జగన్ పరిపాలన ఉందని, కనీసం మంత్రులకు అధికారాలు ఇవ్వకుండా ముఖ్యమంత్రి వ్యవహరించడం సరైంది కాదన్నారు. మంత్రులు నెలకోసారి జీతం తీసుకుంటున్నారే తప్ప వారికి అధికారాలు ఏమాత్రం లేవన్నారు. సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులను ఉత్సవవిగ్రహాలుగా చేశారని విమర్శించారు. సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని, గృహసారథుల వ్యవస్థను తీసుకొచ్చి వచ్చే ఎన్నికల్లో లబ్దిపొందాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లేక నాణ్యమైన విత్తనాలు లేకుండా రైతు ఇబ్బంది పడుతుంటే కల్తీ విత్తనాలిచ్చే బడాబాబుల కొమ్ముగాస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 70 రకాల పనులు చేసే అసంఘటితరంగ కార్మికులు 80లక్షలు పైగా ఉంటే వారికి నెలవారి కూలి రూ.6, 200గా ఉందన్నారు. అదే పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రంలో రూ.11,587గా ఉందన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. టిటిడిలోనూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అందేలా చూడాలన్నారు. టిటిడి అటవీ కార్మికులు 800 రోజులుగా ఆందోళన చేస్తుంటే యాజమాన్యం, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.

ఆర్బీఎస్ ఉన్నత పాఠశాలలో భోగి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్బీ బీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు భోగి సంబ రాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు జేకె స్టీల్ అధినేత బొల్లినేని జగన్నాథ నాయుడు బహుమతులను అందించేందుకు ఆర్థిక సహకారం అందించారు. బహుమతులను ఎస్ఎంసీ ఛైర్మన్ ఆర్కాడు శంకర్, ప్రధానోపాధ్యాయులు కత్తి రాజేశ్వరి, కమిటీ సభ్యులు శైలజ చేతులు మీదుగా అందజేశారు.

వాయులింగేశ్వరుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన వాయులింగేశ్వర స్వామిని బుధవారం ఏపీ టూరిజం, ఆర్కియాలజీ ముఖ్య కార్యదర్శి జి.వాణిమోహన్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్ రెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.సి మల్లికార్జున్ ప్రసాద్, ఏ.ఈ.వో సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకీ సేవ

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామస్మరణతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసమూర్తి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గురుకులంలో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ సమీపంలోని గాంధీనగర్ వద్ద ఉన్న మినీ గురుకుల పాఠశాలలో శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న చిన్నారులచే కేక్ కట్ చేయించారు విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని ప్రభుత్వం కూడా అనేక సదుపాయాలు కల్పిస్తుందని చిన్నతనం నుండి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి దాన్ని సాధించాలని సూచించారు సంక్రాంతి సెలవుల్లో గ్రామాలకు వెళ్లినప్పుడు చిన్నారులు కాలువలు చెరువుల్లో దిగి ప్రమాదాలకుగురికాకుండాజాగ్రత్త వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవా సమితి నిర్వాహకులు శ్యామ్‌యాదవ్, టూ టౌన్ సిఐ వెంకటేశ్వరరావు, ఆదురు రత్నం, ప్రిన్సిపాల్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో ప్రతినెలా జరిగే డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమం జనవరి 13వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల మధ్య తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలు,సూచనలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు 087722-63261 అనే నెంబర్ కు సంప్రదించవచ్చును.

గొప్ప మనసున్న నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా ప్రారంభించిన సంక్రాంతి కానుకను తిరుచానూరు పంచాయతీలో తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తిరుచానూరు సర్పంచ్ కె. రామచంద్రా రెడ్డి బుధవారం అందజేశారు.దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యే నూతన ఆలోచనలతో పేద ప్రజలకి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా సంక్రాంతి కానుక ఒక్కటి అని తిరుచానూరు సర్పంచ్ కె రామచంద్రారెడ్డి అన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్రాంతి కానుకను అందజేస్తున్న గొప్ప మనసున్న విలువలున్న గొప్ప నాయకుడు మన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తిరుచానూరు పంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపిపి మోహిత్ రెడ్డి,వార్డు మెంబర్లు,వైసిపి నాయకులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీ సర్పంచ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పట్టు ఎంపిటిసి యోగానంద రెడ్డి, ఆర్ ఆర్ యూత్ వాసు, సభ్యులు పాల్గొన్నారు.

ఆశా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతాల్లో ని ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అనుబంధ సఘం తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. కుమార్ రెడ్డి, కె. రాధాకృష్ణ గారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశా కార్మికులకు సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభు త్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 40000 మంది పైగా ఆశా కార్మికుల విధులు నిర్వహిస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీ య వేధింపులు మానుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశా కార్మికులను కుదించే పనిలో ఉందని ఈ తప్పుడు నిర్ణయాన్ని మానుకోవాలని డిమాం డ్ చేశారు. అర్హత ఉన్న ఆశ వర్కర్లను ఎ.యన్.యం గుర్తించాలని, కరోనా కాలంలో కూడా వారీ ప్రాణాలును అనంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడారని అన్నారు. ఆశ కార్మికులకు అందిస్తున్న గౌరవ వేతనం ఒకేసారి అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న ఉన్న ధరలకు అనుకూలంగా కుటుంబ పోషించడం చాలా కష్టంగా ఉందని సుప్రీం కోర్టు చెప్పిన ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్మిక సమస్యలపైన ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ పోరాటాన్ని కూడా చేపడుతా మని అన్నారు. ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొదండయ్య మాట్లాడుతూ ఈ జిల్లాలో ఆశా కార్మికులు రాజకీయ వేదిక గురవు తున్నారని ఆశా కార్మికులను డబ్ల్యూహెచ్వో ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని, రాష్ట్రప్రభుత్వం గుర్తించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు జె రామచంద్రయ్య జిల్లా ఆఫీస్ బేరర్స్ సర్దార్ శివ, వైఎస్ మణి, ఏపీ బాల, మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు మహేష్, గోపి , షణ్ముగం, భాస్కర్, శంకర్, హరి ప్రసాద్, ఆశా వర్కర్లు చాముండేశ్వరి, ప్రేమ, భాగ్యలక్ష్మి, సుధా, హైమావతి పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన 'రిపబ్లిక్ ఆఫ్ కొరియా' డిప్యూటీ కాన్సుల్ జనరల్

విశాలాంధ్ర- సత్యవేడు: చెన్నైలోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా డిప్యూటీ కాన్సుల్ జనరల్ హోంజే బుధవారం శ్రీసిటీని సందర్శించారు. రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబార కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న లాభాపేక్ష లేని సంస్థ అయిన చెన్నైలోని కొరియా ట్రేడ్-ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ కొట్రా చెందిన సర్టిఫైడ్ కస్టమ్స్ అటార్నీ తైవాన్ కిమ్ మరియు జిహ్వాన్ లతో కలిసి ఆయన విచ్చేశారు.శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీసిటీ మౌళిక సదుపాయాలు,పారిశ్రామిక ప్రగతి,ప్రత్యేకతలను శ్రీసిటీమేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి వివరించారు. ఇక్కడ వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలు,కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుండి అందే ఆర్థిక ప్రోత్సాహకాలు, శ్రీసిటీలో పరిశ్రమ ఏర్పాటు వలన చేకూరేప్రయోజనాలనువారి దృష్టికి తెచ్చారు.శ్రీసిటీ సందర్శనకు విచేసినందుకు డిప్యూటీ కాన్సుల్ జనరల్, ఇతర బృంద సభ్యులకుకృతజ్ఞతలు తెలిపిన రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ గురించి మరింత తెలుసుకోవడానికి హోంజేశ్రద్ధ చూపడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నాము అన్నారు. ఆయన పరిశీలనలు తమకు ప్రోత్సాహాన్ని ఇవ్వడంతో పాటు, దక్షిణ కొరియా నుండి మరిన్ని వ్యాపార పెట్టుబడులురావడానికి మార్గం సుగమం చేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం ఎంతో బాగుందన్నహోంజే, ఇక్కడ పలుకొరియన్ కంపెనీలుఉండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.భారతదేశంలో పెట్టుబడులు పెట్టే ఆసక్తి ఉన్న కొరియన్ కంపెనీలకు శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్ని తెలియచేస్తానన్నఆయన, శ్రీసిటీని సందర్శించాలని తమ వ్యాపార ప్రతినిధులకు సూచిస్తామని పేర్కొన్నారు.వ్యూహాత్మక స్థానం, నాణ్యమైన విద్యుత్, నీటి సరఫరా, ఈ ప్రాంతంలో మానవ వనరుల లభ్యత ఇతర అనేక ప్రయోజనాల దృష్ట్యా,కంపెనీలు భారతదేశంలో తమ పెట్టుబడుల కోసం శ్రీసిటీని ఇష్టపడతాయని డిప్యూటీ కాన్సుల్ జనరల్ అన్నారు.కాగా,మెగా ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రస్తుతం ఉన్న మౌళిక సదుపాయాలను వీక్షించడం,వ్యాపార సామర్థ్యాన్ని అంచనా వేయడం ఈ పర్యటన ఉద్దేశం. చర్చల సమయంలో శ్రీసిటీకి సంబంధించిన వివిధ అంశాలపై హోంజే, ఇతర అధికారులు ఎంతోఆసక్తిని కనబరిచారు మరియు ప్రశ్నలద్వారా తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. చర్చల అనంతరం, శ్రీసిటీలోనిహ్యుందాయ్ ఇంజినీరింగ్ ప్లాస్టిక్స్ పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి సౌకర్యాలను పరిశీలించారు.

నిరుపేదల సేవలో ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు

విశాలాంధ్ర - ఏర్పేడు : ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు సేవ చేయడంలో ట్రస్ట్ ప్రతి ఏటా సేవలను విస్తృత పరుస్తోంది. 2007వ సంవత్సరం నుంచి ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . పాపా నాయుడుపేట కేంద్రంగా ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు పాపా నాయుడు పేట తోపాటు మరికొన్ని ప్రదేశాలలో కూడా ట్రస్టు సేవలు అందించింది. తాము పది రూపాయలు సేవ చేస్తే వంద చేశామని చెప్పుకునే ఈ రోజుల్లో 14 ఏళ్లుగా పేదలకు సేవ చేస్తూ ప్రచారానికి దూరంగా రెండు కుటుంబాల వారు సేవలందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ఏర్పేడు మండల పాపానాయుడుపేటకు చెందిన మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, మేకలత్తూరు చంద్రశేఖర్ అలియాస్ ఎస్ఎస్ చంద్ర కుటుంబాలు ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తంబా సుబ్రహ్మణ్యం ఎస్ ఎస్ చంద్ర ల కుటుంబాలు 14 సంవత్సరాల పైగా నిరుపేదలకు తమ వంతు సాయం అందిస్తున్నారు. ఏర్పేడు మండల మర్రి మంద గ్రామంలో వున్న ఎస్ఎస్ కుటుంబాల పొలంలో వృద్ధులకు మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం (ఎస్ఎస్) మేకలత్తూరు చంద్రశేఖర్ 2007 నుండి దుస్తులు ప్రతి ఏటా అందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నాడు భోజనాలు ఏర్పాటు చేవారు. వన భోజనాలలో పేదలతోపాటు కలిసి భోజనం చేశారు. అనంతరం 70వి మంది వృద్ధ మహిళలకు దుప్పటి, చీర, రవికెలతో పాటు దక్షిణ, మగవారికి దుప్పటి, పంచె, టవలు, దక్షిణ అందించారు. వీటితోపాటు ప్రత్యేకంగా సోపులు టూత్ పేస్టులు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు .తమకు 14 సంవత్సరాలుగా తంబా సుబ్రమణ్యం, మేకలత్తూరు చంద్రల కుటంబాలు చేస్తున్న సేవలను వృద్ధుల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడుపేట సర్పంచ్ మేకలత్తూరు లలితా కరుణాకర్, మేకలత్తూరు కరుణాకర్, మేకలత్తూరు కుమార్, ఈఓపిఆర్డి బాలసుబ్రమణ్యం రెడ్డి, మేకలతూరు తేజ, రాష్ట్రీయ సేవా సమితి సిబ్బంది అన్నా దొరై , ఎస్ వి ఫైనాన్స్ అధినేత రోశయ్య ,రిటైర్డ్ హెడ్మాస్టర్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేత హై స్కూల్‌లో వేడుకగా సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజేత హై స్కూల్ లో సంక్రాంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ మన సంస్కృతి సాంప్రదాయాలకు తగిన దుస్తులు ధరించి అందరిని అలరించారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసి, పిల్లలకు గాలిపటాల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పొంగళ్ళు పొంగించి పాఠశాలలో సంక్రాంతి పండుగ సందడి చేశారు. పండుగ ప్రాముఖ్యతను గురించి పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పండుగ వాతావరణంతో ఉల్లాసంగా గడిపారు.

ఎంజీఎం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో బుధ వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... సంక్రాంతి తెలుగు వారికి ఎంతో ముఖ్యమైన పండుగ అన్నారు. తెలుగు పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలు తెలియచేస్తాయన్నారు. ఇక భోగి మంటలు వేసి తద్వారా విద్యార్థులకు తెలుగు సాంప్రదాయ పద్ధతులు ఎలా ఉండాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంజీఎం స్కూల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ప్రధానోపాధ్యాయులు ఈ. మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గంధమహోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేట ప్రాంతంలో ఉన్న దర్గా వద్ద మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో గంధ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మత పెద్దలు దర్గా వద్ద గంధమోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్లిం సోదరులు గంధమోత్సవంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా పరిసర ప్రాంతాల్లో రకరకాల రంగుల విద్యుత్ దీపాలంకరణ ఘనంగా ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జగనన్న తోడును సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: జగనన్న తోడు లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారుల కు కలెక్టర్ హరి నారాయణ సూచించారు. బుధవారం 6వ విడత జగనన్న తోడు పథకాన్ని తాడేపల్లె నుండి వర్చువల్ విధానంలో కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి లబ్ధిని జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో జిల్లా నుండి జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ యం.హరినారాయణన్, చిత్తూరు నగర మేయర్ అముద, జెడ్పి వైస్ చైర్మన్ రమ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కర్నూల్ రీజియన్ చైర్ పర్సన్ శైలజా రెడ్డి, డిఆర్డిఏ పిడి తులసి, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు తోడుగా నిలిచేందుకు జగనన్న తోడు పథకం ద్వారా అర్హులకు సంవత్సరానికి రూ.10 వేలు చొప్పున వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నదని, పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. 6 వ విడత జగనన్న తోడు పథకం ద్వారా జిల్లాలో 13,763 మంది రూ. 13.76 కోట్లు లబ్ధి పొందుతున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు మెగా చెక్కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి ఘటనను ఆరా తీసిన అమిత్ షా

విశాలాంధ్ర - పుంగనూరు : రాష్ట్ర యువ నాయకుడు బి. రామచంద్రయాదవ్ ఇంటిపై జరిగిన దాడిపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరా తీశారు. మంత్రి అమిత్ షా ఆహ్వానం మేరకు బుధవారం న్యూఢిల్లీలోని ఆయన స్వగృహంలో రామచంద్రయాదవ్ కలిసి 45 నిమిషాల పాటు ఏకాంతంగా చర్చించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఇల్లు, ఆస్తుల ధ్వంసంపై తన వద్ద సమాచారం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రైతు సమస్యలపై రైతు భేరి బహిరంగ సభ నిర్వహించాలని ఏర్పాట్లు చేసుకోగా మంత్రి పెద్దిరెడ్డి పోలీసులు ద్వారా అడ్డుకున్నట్లు వివరించారు. డిసెంబర్ 4వ తేదీ రైతుబేరి సభకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోగా,అదే రోజు రాత్రి 300 మంది వైసీపీ నాయకులు,కార్యకర్తలు రాజకీయంగా తనను ఎదుర్కోలేక రాళ్లు,కర్రలు, రాడ్లతో ఇంటిని ధ్వంసం చేసి 6 కార్లు, ఆస్తులు నాశనం చేసి తనను, తన కుటుంబాన్ని హతమార్చేందుకు హత్యాయత్నానికి పాల్పడినట్లు వివరించారు. పుంగనూరుతో బాటు రాష్ట్రంలో అరాచక పాలన, దౌర్జన్యాలు, దాడులు, అక్రమాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడుతోందని మంత్రికి వివరించారు. వైసీపీ పాలనలో అరాచకాలతో ప్రజలు విసిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇంటి పై దాడి విషయంలో విచారణకు ఆదేశించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలు, పోలీస్ వ్యవహార శైలిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్థానిక లక్ష్మీనరసింహ విద్యాసంస్థలు సంక్రాంతి సంబరాలు ఘనంగా బుధవారం జరుపుకున్నారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సంతోషాన్ని నింపాలని ఎస్ ఎల్ ఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగిమంటలు వేసి రంగురంగుల రంగ వల్లులతో గొబ్బెమ్మలను ఉంచి సంక్రాంతి పాటలు పాడారు. సాంప్ర దాయ బోనాలు ఏర్పాటు చేసి షడ్ రుచులతో కూడిన వంటకాలు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, వెంకటేష్, పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు, కిషోర్, కృష్ణవేణి హంస, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పక్కాగా విజయస్ఫూర్తి కార్యక్రమం అమలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణుల అవ్వాలని ఉద్దేశంతో విజయ స్ఫూర్తి అనే ప్రోగ్రాం తీసుకువచ్చిందని ఈ ప్రోగ్రాం పక్కగా ఆములయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు 6 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రతిరోజు ఫోన్ చేసి వాళ్ళ చదువుపై ఆరా తీయాలని అప్పుడే పూర్తిస్థాయిలో మనం అనుకున్న ఫలితాలను సాధించగలమని తరువాత జనవరి 19వ తేదీ నుండి మార్చి 23 వరకు దీనిపై టెస్టు నిర్వహిస్తామని తూగుద్రం హై స్కూల్ హెచ్ఎం ఎస్. శరవణ రెడ్డి తెలిపారు.

ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయండి

విశాలాంధ్ర - పాలసముద్రం : ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని తాసిల్దార్ బాబు అన్నారు బుధవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేస్తూ కొత్తగా ఓటు హక్కు కోసం వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఎవరైనా చనిపోయి ఉంటే అటువంటి వారిని గుర్తించి ఓటర్ల జాబితా నుండి తొలగించాలని అదేవిధంగా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వాటిని సరి చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు జరగకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాల



విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ సమీపంలోనే మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాల రాష్ట్రంలోనే ఒక అరుదైన గౌరవాన్ని సాధించినది కళాశాల పనితీరును మౌలిక వసతులను సేవ దృక్పథాన్ని విద్యార్థులకు శిక్షణ ఉపాధి అవకాశాలను కల్పించడము మొదలగు విషయాలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు లోబడిన ఎన్ ఎ ఎ సి కమిటీ మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకు ఎ ప్లస్ గ్రేడ్ ను సాధించడం ద్వారా మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల అత్యున్నతమైన ఏ ప్లస్ గ్రేడ్ ను బహుకరించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. ఎ ప్లస్ గ్రేటును సాధించడం ద్వారా మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల జిల్లాలోనే ఒక ప్రముఖమైన ఇంజనీరింగ్ కళాశాల గా గుర్తింపు పొందడమే కాక పలమనేరు లాంటి ఒక గ్రామీణ ప్రాంతానికి జాతీయ స్థాయి గుర్తింపు పొందినట్లు కరస్పాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్ ఏ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ మురళీమోహన్,హెచ్ ఓ డి లు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అందరూ కలిసి ఉమ్మడిగా సమిష్టి కృషి ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు వీరందరికీ ప్రస్తుత విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు,చైర్మన్ ఎం ఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తెలిపారు.

ఉత్తమ ప్రతిభకనబరచిన కేఈసి విద్యార్థులు

విశాలాంధ్ర - కుప్పం: ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, పలమనేరు అధ్వర్యంలో నిర్వహించిన 15వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ రీజనల్ స్థాయి పోటీలలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బిసి నాగరాజు తెలిపారు. హైజంప్ లో మోహన్ రెడ్డి, విజయ్ కుమార్ విద్యార్థులు రెండు, నాల్గవ స్థానాలను సాదించారని తెలిసారు . డిస్క్ త్రో లో ఎం. విజయకుమార్ మూడవ స్థానన్ని సాదించాడు అని, అదేవిదంగా లాంగ్ జంప్, రన్నింగ్ లో నాల్గవ స్థానాన్ని సంజయ్ ప్రకాష్ రెడ్డి, నవీన్ సాధించారని, షార్ట్ పుట్ నందు చందన అనే విద్యార్థిని నాలుగో స్థానాన్ని, రన్నింగ్ లో శ్వేతా అనే విద్యార్థిని మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని, వారిని అభినందిస్తున్నానని అన్నారు. కళాశాల నందు క్రీడలకు సంబంధించిన అన్ని సదుపాయాలను కల్పించి వారికి శిక్షణ ఇవ్వడంతో జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాణిస్తున్నారని చైర్మన్ బిసి నాగరాజు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను అభినందించిన వారిలో వైస్ చైర్మన్ సునీల్ రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, పిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, పిఆర్ఓ ప్రవీణ్ వున్నారు.

ఫేస్ రికగ్నైజేషన్‌ను రద్దు చేయాలి :ఏఐటియూసి

విశాలాంధ్ర - తిరుపతి : అంగన్వాడి వర్కర్స్ -హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ డిమాండ్ ఈరోజు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ప్రభావతి అధ్యక్షతన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంగన్వాడి వర్కర్స్ జిల్లా పిడి గారికి ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ ని పేస్ రికగ్నిజేషన్ నుంచి ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి, వేతనాలు వేతనాలు పెంచి తరువాత అమలు పరచాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పని చేయకుండా సక్రమంగా పనిచేయకుండా సర్వరు పనిచేయకుండా ఇబ్బందులు పడుతున్నారు మినీ అంగడి వాడి లను కూడా మెయిన్ వర్కర్స్ గా గుర్తించాలని కోరారు అనంతరం పిడి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆమె సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చొరవ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ, ఏఐటీసీ జిల్లా నాయకులు దాసరి చంద్ర జిల్లా నాయకురాలు ప్రభావతి చిత్తూరు ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శుల అరుణ రమాదేవి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్య పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం ను శాంతిపురం మండలం సొన్నే గాని పల్లి లో ఎమ్మెల్సీ భరత్ నిర్వహించారు. ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన వివరాలు తెలియజేస్తూ వారి సమస్యలు సైతం పరిష్కరించే దిశగా గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ అమ్మ ఒడి, విద్య దీవెన, వసతి దీవెన లాంటి మహత్తర పథకాలను తీసుకొచ్చి యువతరం కోసం పాటుపడే నిజమైనా నాయకుడు, యువత గొప్ప చదువులు చదువుకొని గొప్ప స్థాయిలో ఉండాలని బంగారు బాటలు పరుస్తున్న నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అంతేకాదు వాలంటీర్ వ్యవస్థ ద్వారా మన యువతకు ఒక్కటే సారి రెండున్నర లక్షల మందికి ఉపాధి కల్పించారు అని, ఆ వాలంటీర్లే నేడు అనునిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ సేవలు అందించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనను చేశారని, ప్రతి కుటుంబానికి వారికి జీవనోపాధి కల్పించే దిశగా ఎన్నో పథకాలను తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడపడుతున్నారని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎమ్మార్వో లోకేశ్వరరావు, ఎంపీడీవో హేమమాలిని , జడ్పిటిసి శ్రీనివాసులు , ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, వైకాపా నేతలు మురళి రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ,,కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. డి .రవి డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: హమాలి కార్మికుల సంక్షేమ బోర్డును రాసుకోవడం ఏర్పాటు చేయాలని అమల వర్కర్స్ రాష్ట్ర యూనియన్ కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అమాలి వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో కే.మణి అధ్యక్షతన జరిగిందిసమావేశానికి హాజరైన హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.డి. రవి మాట్లాడుతూ భారతదేశం వ్యాప్తంగా వివిధ రంగాల్లో వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలి, జట్టు ముఠా, కార్మికులు కోట్లాది మంది లోడింగ్ , అన్లోడింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్న హమాలి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు. ప్రజలకు సంబంధించిన నిత్యవసర వస్తువులు మొదలుకొని అనేక వస్తువులు హమాలీ కార్మికులు ఒక్కరోజు అన్లోడ్ చేయకపోతే రవాణా స్తంభించబోయే అవకాశం ఉందన్నారు. అలాంటి హమాలి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం రాయితీలు కల్పించకపోవడం శోచనీయమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందో హమాలి కార్మికులకు కూడా హమాలీ కార్మికులకు సంక్షేమ ఏర్పాటు చేసి హమాలి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ హమాలీ, ముఠా, జట్టు, ఖలాసి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలు జనవరి 29, 30,31 తేదీల్లో తిరుపతి జిల్లా లో జరిగే మహాసభల్లో హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యచరణ రూపొందించు నున్నారని తెలిపారు సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ .నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో సుమారు 48 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు ఉన్నారని అందులో వ్యవసాయ రంగం , నిర్మాణరంగం ,తర్వాత అతి పెద్ద రంగం హమాలీ రంగం ఇలాంటి వ్యవస్థ కలిగిన హమాలీ రంగాన్నికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు హమాలీలు తన బతుకంతా బజార్లో ధారపోసి చీకటిలో బ్రతుకు ఈడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికులను గుర్తించి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు హ మాలి కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటాలకు ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారుఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్, ఏఐటీయూసీ నాయకులు కే మని ,దాసరి చంద్ర, కే రమాదేవి, జనరల్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు,కమల్ , సిమెంట్ స్టీల్ అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వి రమేష్ వినోద్ , మనవాళ్లన్,సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ ,మనోహర్, ఫీడ్ హమాలి యూనియన్ నాయకులు బాబు నాయుడు ,మధుసూదన్ రావు మునస్వామి తదితరులు పాల్గొన్నారు

జిల్లా టిడిపి కార్యాలయంలో బిసిసెల్ సమావేశం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని విలేఖరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తి నాని ఎమ్మెల్సీ దొరబాబు, జోన్ 4 కోఆర్డినేటర్ , తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి మట్లాడుతూ ఎన్టీఆర్ చరిత్రను గుర్తుచేసుకుని ఆయన స్ఫూర్తితో కమిటీలు పనిచేయాలని పిలుపునిచ్చారుఈజగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏ క్షణమైన అసెంబ్లీని రద్దు చేసే అవకాశముందని ఎన్నికలు వీలైనంత త్వరగానే వచ్చే అవకాశముందని, అందుకు పార్టీ శ్రేణులు సమయాత్తం అవ్వాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత జగన్‌ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌ని పదవుల పేరిట బీసీలను మభ్యపెట్టిందని, వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని విమర్శించారు. ఈ ప్రభుత్వంపై అన్ని వర్గాల్లోనూ, ఉద్యోగుల్లోనూ అసంతృప్తి పెరిగి పోయిందని, వారంతా ఎన్నికల్లో బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు, బీసీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి కులవృత్తి దారులకు చేతి వృత్తిదారులకు ఆదరణ పథకం పేరట వేల కోట్ల రూపాయలను బీసీలకు ఖర్చుపెట్టిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని కొనియాడారుజిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, సీఎం జగన్ బీసీలను దారుణంగా మోసం చేశాడని విమర్శించారు, ప్రభుత్వ, జగన్ వైఫల్యాలను బీసీలందరిలోకి తీసుకెళ్లే విధంగా విధంగా బీసీ సాధికార కమిటీలను బలోపేతం చేసుకోవాలన్నారు, కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో బీసీ సదస్సులను నిర్వహించాలని తీర్మానించారు. వన్నె కుల, గౌండర్, మొదలియార్ల ,బీసీ సాధికార కమిటీలు ఏర్పాటు ప్రక్రియను లోపు పూర్తిచేయాలని పేర్కొన్నారు.ఎమ్ ఎల్ సి దొరబాబు మాట్లాడుతూలి జగన్ ప్రభుత్వం దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగాకోరారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాములో బీసీ భవన్ కు 5 కోట్ల మంజూరు చేసి 90% పనులు పూర్తి చేసినప్పటికీ కనీసం ఆ 10% పనులు కూడా పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించార, తెలుగుదేశం పార్టీ ఆవిర్భం ఇచ్చిన తర్వాత అనేకమంది విద్యావంతులకు, లాయర్లకు శాసనసభ్యులుగా అవకాశం కల్పించిన అటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆఖరికి బస్ కండక్టర్ పగిడి గోపాల్ గారిని పుంగనూరు లో శాసనసభ్యులుగా చేసిన ఘనత నందమూరి తారక రామారావు అని తెలియజేశారు, అదేవిధంగా మండల/గ్రామ స్థాయిలో కమిటీల పూర్తి చేయాలని పిలుపునిచ్చారు ప్రత్యేక ఆహ్వానితులు జోన్ 4 కోఆర్డినేటర్ తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ సాధికారతకు మొదటి నుంచి కట్టుబడి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ విషయాన్ని కింది స్థాయిలో బీసీ సోదరులందరికీ తెలియజేయాల్సిన బాధ్యత బిసి కమిటీదే నన్నారు.బీసీలందరిని సమైక్యం చేసి అధికారాని సాధనకు కృషిచేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలనే ఆలోచనను రగిలించిన నేత దివంగత ఎన్టీఆరే నని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షణ్ముగం మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 52 శాతం బీసీలంతా ఐక్యంగా పోరాడితే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మన బీసీలకు న్యాయం జరుగు తుందని అదేవిధంగా బీసీ విద్యార్థులకు విదేశీ విదేశీ విద్య కూడా అందుతుందని తెలియజేశారు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ, వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ పథకాలు రద్దు చేసినటువంటి నాయకుడు జగన్మోహన్ రెడ్డి దేనని, 2024 ఎన్నికల్లో బీసీలు అంత ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలియజేశారు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ మాట్లాడుతూ కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ ఆగడాలను రౌడీయిజాన్ని, అక్రమ దందాలను, త్వరలోనే బయటపెడతామన్నారు.

జైజవాన్, జైకిసాన్ నినాదానికి ప్రాణంపోసిన లాల్ బహుదూర్ శాస్త్రి

పలమనేరు-విశాలాంధ్ర: భారతదేశంలో జైజవాన్ జైకిసాన్ నినాదానికి ప్రాణంపోసిన మహానుభావుడు లాల్ బహదూర్ శాస్త్రి అని పట్టణ భారతీయజనతా పార్టీఅధ్యక్షులు అబ్బూరి తాతయ్యనాయుడు అన్నారు.బుధవారం బిజెపి పార్టీ కార్యాలయంలో లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తాతయ్య నాయుడు మాట్లాడుతూ...అవినీతికి ఆమడ దూరంగా ఇచ్చిన పదవికి పరమార్థం ఆదర్శానికి అనుసరణీయంగానీతి నిజాయితీలకు నిలువుటద్దంగా ఆయన జీవితాన్ని కొనసాగించారని కొనియాడారు.భారతదేశ రెండవ ప్రధానమంత్రిగా భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖపాత్రధారి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఆయన 1920లలో భారత స్వాతంత్ర్యో ద్యమంలో తన స్నేహితుడు నితిన్ ఎస్లావత్ తో కలసి చేరాడు. ఆయన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం "భారతరత్న"అవార్డును ఇచ్చిసత్కరించారని ఆయన వివరించారు. అంతటి గొప్పవ్యక్తి అడుగుజాడల్లో భారతీయులు నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో గిరిబాబు,న్యాయవాది వెంకటేష్,సంజయ్ కుమార్,ఈశ్వర్, సత్యేంద్ర,శివాలయం మాజీ చైర్మన్ రమ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక వైద్యాధికారి బేలు పల్లి నందు గర్భవతులకు బిపి షుగర్ రక్తహీనతకి పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరిగినది సావిత్రి ఆరోగ్య విద్య బోధిస్తూ గర్భవతులు పోషకాహారం తీసుకొని ప్రతి నెల డాక్టర్ పరీక్షలు చేసుకున్నప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉందరని తెలిపారు చిన్న పిల్లల్లో జలుబు దగ్గు ఉన్న ఎడల అశ్రద్ధ చేస్తే శ్వాసకోశ వ్యాధులకు దారితీసి ప్రాణాంతకము అవును కావున ఆయసం దగ్గు జలుబు జ్వరము మగతగా ఉండడము శరీరం చల్లబడడం శ్వాసక్రియలో గురక వంటివి నిమోనియా లక్షణములు ఈ లక్షణములు గుర్తించి తక్షణమే ఆసుపత్రికి తీసుకెళ్లి మందులు ఇప్పించాలని తెలిపారు స్కూల్ నందు పోషకాహారం గురించి సీజనల్ వ్యాధులు నివారణ నిర్వహణ పరి సరములు శుభ్రత వ్యక్తిగత శుభ్రత గురించి తెలిపారు

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

-జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఇళ్ల పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డీఎం పురం, పాదిరికుప్పం గ్రామాలకు పక్కాగృహాల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించి స్థలాలను జేసీ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇల్లు లేని వారందరికీ ఇంటి పట్టాలతో పాటు గృహ నిర్మాణాలు చేసి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. డీఎం గ్రామంలో 39 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వారికి కేటాయించి ఇళ్ల స్థలాల్లో రోడ్డు, తాగునీటి పైప్ లైన్లు వేయడం కూడా జరిగిందన్నారు. అనంతరం కాలనీ నిర్మాణాలపై లబ్ధిదారులను అడిగారు. దీంతో లబ్ధి దారులు మాట్లాడుతూ ఊరు చివర ఉందని, కొంత వరకు మిట్ట పల్లాలు ఉండడం వల్ల ఇళ్ల నిర్మాణం చేయడం సాధ్యం కాదని మాకు మరో ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని, వారు కోరారు. అనంతరం జేసి మాట్లాడుతూ ప్రభుత్వం, మంజురు చేసిన స్థలం మార్పు కోసం గ్రామ సభ నిర్వహించి గ్రామస్తులు ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలని తద్వారా ప్రభుత్వ అనుమతితో ప్రత్యామ్నాయ స్థల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు వారికి కావాల్సిన ప్రాంతంలో స్థలాన్ని జేసికి చూపించడంతో లబ్ధి దారుల అభిప్రాయాలను ఆడిడి తెలుసు కోవాలని ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పాదిరికుప్పం గ్రామంలో లబ్ధిదారులకు కేటాయించి స్థలాలను రెండు చోట్ల పరిశీలించారు. గ్రామంలో లబ్ధిదారులు 40 మంది ఉన్నారని వారు తమ గ్రామ సమీపంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నట్లు జేసీ చెప్పారు. అయితే చిత్తూరు - పుత్తూరు. జాతీయ రహదారి పక్కన కూడా ఇళ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని స్థానిక అధికారులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే లబ్ధిదారులను సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

నూతన మార్కెట్ యార్డ్ పనులు ప్రారంభం

పలమనేరు విశాలాంధ్ర : నియోజకవర్గ పరిధిలోని వి కోట మండలంలోని శివునికుప్పం వద్ద నూతన మార్కెట్ యార్డు పనులను ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్కెట్ యార్డ్ పనులు త్వరగా పూర్తి అవుతే రైతులకు వ్యాపారస్తులకు బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసి వైస్ చైర్మన్ అంజప్ప, పలమనేరు మార్కెట్ యార్డు కార్యదర్శి సంజీవ్ కుమార్, నరసింహారెడ్డి, పలమనేరు వి.కోట మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పాలసముద్రం : ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో విద్యావతి అన్నారు బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా రైతులు పండ్ల మొక్కలు నాటుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు ఎప్పటికప్పుడు కొత్త పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని అదేవిధంగా కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో బాల ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మైనార్టీ నాయకునికి పరామర్శ

విశాలాంధ్ర - పుంగనూరు: -పట్టణంలోని టిడిపి మైనార్టీ నాయకులు సామాజికవేత్త సయ్యద్ సుహేల్ భాషను వైసిపి టిడిపి ఇరువర్గాల ఘర్షణ కేసులో మంగళవారం రోజున సోమల పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగింది. అందులో భాగంగా మదనపల్లె సబ్ జైల్లో ఉన్న సయ్యద్ సుహేల్ భాషను టిడిపి నాయకులు బుధవారం రోజున పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ఎలాంటి భయం పడవనవసరం లేదని సూచించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి మార్పురి రమేష్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి డైరెక్షన్లో పోలీసులు పని చేస్తున్నారని తెలియజేశారు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని చేసుకోవడానికి వెళితే వైసిపి శ్రేణులే మా నాయకులపై వాహనాలపై దాడులు చేస్తే పోలీసులు మాత్రం మా పార్టీకి చెందిన నాయకులపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో అక్రమ కేసులు పెట్టే అధికారులు న్యాయమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పోలీస్ గిరి రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మండల కార్యదర్శి ప్రసాద్ స్వామి టిడిపి నాయకులు సి.వి.రెడ్డి నౌషాద్ బాషా హనీఫ్ బాషా రాఘవేంద్ర చంద్రశేఖర్ అడ్వకేట్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పొందిన క్వారీలను సత్వరమే ప్రారంభించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో అనుమతులు పొంది ఇంకా ప్రారంభించని క్వారీలను సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మైనింగ్ మరియు ఎన్విరోన్మెంటల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ చాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్వారీ లీజులు పొంది ఇంకా ప్రారంభంకాని సుమారు 117 యూనిట్లపై సమీక్ష నిర్వహించారు. మైనింగ్ నుండి అనుమతులు పొంది ఇంకా ప్రారంభించని క్వారీలు సత్వరమే ప్రారంభించాలని, లేనిచో తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో షోకాజ్ నోటీసులు అందినా కూడా క్వారీల ప్రారంభానికి తదుపరి చర్యలు చేపట్టని 25 క్వారీలపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన క్వారీలు తొందర్లోనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెన్యువల్స్, బదిలీలకు ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తులను ఎన్విరాన్మెంటల్ కంట్రోల్ బోర్డ్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎప్పటికప్పుడు పరిశీలించి అనుమతులను మంజూరు చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ ఉప సంచాలకులు చిత్తూరు ప్రసాద్, నెల్లూరు సూర్య చంద్ర రావు, పొల్యూషన్ కంట్రోల్ ఏ.ఈ మదన్మోహన్ రెడ్డి, ఈ .ఈ నెల్లూరు రాజశేఖర్, ఏ డి చిత్తూరు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న చైర్మన్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని నారాయణ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి హాజరయ్యారు. స్కూల్ ప్రిన్సిపల్ ఉప్పుల దీపిక, బొకే ఇచ్చి స్వాగతం పలికారు. విద్యార్థులలో పండుగ వాతావరణం, కొత్త బట్టలు, పోనీ పరికిణి లతో సంక్రాంతి సంబరాలు ఉట్టిపడేలా. విద్యార్థులతో కలిసి భోగిమంటలు వెలిగించి, ఎడ్ల బండి మీద ఎక్కి ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థుల కేరింత నడుమ శ్రీమంత్ రెడ్డి కాసేపు విద్యార్థులతో గడిపారు. విద్యార్థులు, ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో ఈ సంక్రాంతి పండుగ వేడుకను ఘనంగా జరుపుకున్నారూ. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకునే పెద్ద పండుగల్లో మకర సంక్రాంతి ఒకటి. ఈ కాలంలో రైతులు పండించిన పంటలన్నీ చేతికొస్తాయి. ఈ సంతోష సమయంలో సంక్రాంతి పండుగ రావడంతో కుటుంబమంతా ఆనందంగా గడుపుతారు. 'భోగ భాగ్యాలనిచ్చే భోగి, సరదానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని కోరుతూ అందరికీ సూళ్లూరుపేట పట్టణ నియోజకవర్గ ప్రజలందరికీ మునిసిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తుపాకుల ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి పోరాడుదాం

- ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు చిన్ని రాజ్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గిరిజనుల అభివృద్ధికి పోరాటాలతో సాధించుకుంటాం ఏ ఐవై ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు చిన్ని రాజ్ డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని ఈ బీసీ కాలనీ బుధవారం గిరిజనులతో శాఖ సమావేశం నిర్వహించారు. ఈ శాఖ సమావేశంలో గిరిజనులు సమస్యలను జిల్లా నాయకుడు కు ఏకరువు పెట్టారు, ఈ సందర్భంగా చిన్ని రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు కూత వేటు దూరంలో ఉన్న ఈ బి సి గిరిజన కాలనీ అభివృద్ధికి నోచుకోకపోవడం దారుణమని విమర్శించారు, కాలనీలో ప్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు లేకపోవడంతో నీళ్ల కోసం ఇబ్బందులు ఎదుర్కోవడం ప్రభుత్వ వైఫల్యం మన్నారు, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపకపోతే పోరాటాలతో సమస్యలు సాధించుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ, అశోక్, శివ, గిరిజనులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి దరఖాస్తులు పరిశీలన ప్రారంభం



విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిశీలన ఆలయ కార్యాలయంలో ప్రారంభ మయ్యాయి.సురుటుపల్లి ఆలయ కార్యనిర్వణ అధికారి కోటి రామచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో దరఖాస్తు పరిశీలన కొన సాగుతోంది. ఆలయ ధర్మకర్తలు మండల నియామ కంపై గత నెలలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు.ఈ నేపథ్యంలో పలువురు ఆశావహులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ధర్మకర్తల మండలికి 262 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఆలయ ఈవో కోటి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా తొలి రోజు బుధవారం దరఖాస్తు చేసుకున్నవారు ఐదు మంది హాజరయ్యారు.ముఖ్యంగా దరఖాస్తుదారులు వారి దరఖాస్తుల పరిశీలన నిమిత్తం నివాసం,బిసి,ఎస్సీ,ఎస్టి వర్గాలు కులం ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,అఫిడవిట్ తదితర పత్రాలను సమర్పించాల్సి ఉంది. జనవరి 11,12,17,18 తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి అధిక సంఖ్యలో 262 దరఖాస్తులందడంతో నాలుగు రోజులు పాటు పరిశీలన జరపనున్నారు.

సమస్యలతో కొనసాగిన సర్వసభ్య సమావేశం

విధి,విధానాలు లేకుండానే ఉపాధి హామీ పనులు

రోడ్లు ఆక్రమణకు గురవుతున్న పట్టించుకోని ఆ శాఖ అధికారులు

విశాలాంధ్ర - చిట్టమూరు: సమస్యలతో కొనసాగిన సర్వసభ్య సమావేశం మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు సన్నారెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని శ్రీ శక్తి భవన్లో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులు,సర్పంచులు,ఎంపీటీసీలు,జిల్లా పరిషత్ సభ్యులు సమక్షంలో నిర్వహించారు.ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు ఆయా శాఖల పనితీరుని గురించి వివరించారు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి ఏపీవో సమావేశంలో మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు గురించి నివేదిక చదువుతుండగా ఎంపిటిసి సభ్యులు జోక్యం చేసుకొని ఉపాధి హామీ పనులు చిట్టమూరు మండలంలో ప్రజలకు ఉపయోగకరంగా ఎక్కడా జరగడంలేదని గతంలో చేసి ఉన్న పనులను చూపించి నిధులు స్వాహా చేస్తున్నారని గ్రామాలలో పనులు చేసే ముందు గ్రామ సర్పంచ్ కి గాని ఆ గ్రామ ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకనే వారి ఇష్టానుసారంగా ఫీల్ అసిస్టెంట్లు పని చేపిస్తున్నారని ఎపిఓ చొరవ తీసుకొని సక్రమంగా ప్రజలకు అవసరమైన పనులు చేయించాలని జడ్పిటిసి చిప్పల వెంకటయ్య అన్నారు.మండల ఉపాధ్యక్షులు బద్దిగా వెంకటరమణయ్య మాట్లాడుతూ మండల కేంద్రానికి ముఖ్య కేంద్రమైన కొత్తగుంటలో కొంత మంది ఆక్రమణదారులు ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించుకొని దుకాణాలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని దీనివల్ల రోడ్డు మీద ప్రయాణించే ప్రయాణికులకు సమస్యలు ఎదుర్కోవడమే కాక పలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్డు మీద ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆయన అన్నారు. బురద గాలి కొత్తపాలెం ఎంపీటీసీ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఈ పంచాయతీకి కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదని అసలే తీర ప్రాంత గ్రామాలు అయిన బురదగాలి,కొత్తపాలెం,' ఎరపాటి తిప్ప,కుమ్మరిపాలెం కి సరైన రోడ్డు మార్గం లేక ఈ ప్రాంతంలో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నామని దీనికి తోడు వారంలో మూడు రోజులు కూడా కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదని పలు పర్యాయాలు అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లిన సమస్యలు పరిష్కరించడం లేదని అసలు తమ పంచాయితీ ప్రజలు ఈ మండలంలో ఉన్నట్టా లేనట్టా అని ఈ మండలంలో ఉంటే విద్యుత్ శాఖ అధికారులు సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆయన విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. అనంతరం మండల అధ్యక్షు లు విజయలక్ష్మి మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి ప్రతి అధికారి హాజరు అవ్వాలని ప్రజాప్రతినిధులు అడిగే సమస్యలను పరిష్కరించి మండలంలో సమస్యలు రాకుండా చూసుకోవాలసిన బాధ్యత అధికారులకే కాక నాయకులకు కూడా ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ యువరాజు ,ఎంఈఓవెంకటకృష్ణయ్య, ఎంపిటిసి లు,సర్పంచు లుపలు శాఖల అధికారులు ఉన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలకై పోరాడాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర- గూడూరు : జగనన్న కాలనీల ఇంటి నిర్మాణం కై ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేంత వరకు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. బుధవారం సాయ ంత్రం 3 గంటలకు గూడూరు సిపిఐ కార్యాలయంలో గూడూరు నియోజ కవర్గ సిపిఐ సమితి సమావేశం సివిఆర్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావే శమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణం అసంపూర్తిగా ఉందని జగనన్న కాలనీ పేరుతో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం అందిస్తున్న 1,80,000 సరిపోదని ఇంటి నిర్మాణం పూర్తిగా చేయడానికి ఐదు లక్షల రూపాయలైనా అవసరం ఉంటుందని అందుకోసం సిపిఐ లబ్ధిదారులకు సాధించేంతవరకు పోరాడాలని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసహనానికి గురై పేదల పెన్షన్లు , సంక్షేమ పథకాలు రద్దుచేస్తామనడం జిల్లా కలెక్టర్ల ద్వారా తిట్టండి అని ప్రోత్సహించడం చూస్తుంటే ప్రభుత్వం భయాందోళనలో ఉన్నట్టుగా అనిపిస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యల వల్ల అధికారులు సైతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , దానికి తోడుగా ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబు నాయు డు రోడ్ షోకు పెద్ద సంఖ్యలో జనాలు తరలి రావడం జీర్ణించుకోలేకపోతున్నాడని విమర్శించారు. దీనితో జీవో నెంబర్ 1 తెచ్చి ప్రతిపక్షాలు గొంతులు నొక్కే విధంగా వ్యవహరిస్తూ ఉన్నారని ఆరోపించారు ఈ తరుణంలో సిపిఐ పార్టీగా దశల వారీగా వివిధ రకాల పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన వివరించారు. జనవరి 17 నుంచి 30 వరకు అన్ని మండల కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వాలని ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పార్టీ నాయకత్వం మొత్తం రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన చేయాలని, ఫిబ్రవరి 6 వ తారీఖున జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేయాలన్నారు. టిడ్కో ఇల్లు , జగనన్న కాలనీ లబ్ధిదారుల సమస్యలు పై విజయవాడలో ఫిబ్రవరి 22న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా విభజనల హామీల కొరకు విద్యార్థి యువజన సంఘాలు నిర్వహిస్తున్న బస్సు యాత్ర పోరాటానికి సిపిఐ సంపూర్ణంగా సహకరి ంచాలని సూచించారు. జనవరి 27వ తారీఖున విశాఖపట్నంలో విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం జరిగే కార్మిక గర్జనకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని అందుకు అవసరమైన సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ గత నవంబర్ నుండి నేటి వరకు జరిగిన పార్టీ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు అదేవిధంగా పార్టీ సభ్యత్వం పూర్తి చేయాలని సూచించారు. జనవరి 15 వ తేదీ లోపు పార్టీ శాఖ సమావేశాలు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి కుమార్ మండల కార్యదర్శి కాలేషా, ఎంబేటి చంద్రయ్య, భాస్కర్, రమేష్, షేక్. జమాలుల్లా, మన్సూర్, బాలాజీ, సుబ్రహ్మణ్యం, బాషా మొహిద్దీన్, యస్దాని తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలు సులోచనకు అభినందనలు

విశాలాంధ్ర - తిరుపతి : సప్తగిరి నగర్ ప్రాథమిక పాఠశాల తిరుపతి నందు పనిచేయుచున్న శ్రీమతి బి సులోచన ప్రధాన ఉపాధ్యాయురాలు గారికి సావిత్రిబాయి పూలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది మరియు మిత్రులు 03-01-2023 వ తేదీన అవార్డు పొందినారు వీరి భర్త మచ్చ వెంకట నారాయణ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సంక్రాంతి సంజీవి అన్న కానుక

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలోని కేసీఎన్ గుంట గ్రామ ప్రజలకు ఆ గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ జట్టి దేవసేన ,జెట్టి వేణు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం సంజీవ్ అన్న కానుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సులూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ గ్రామ ప్రజలకు సంక్రాంతి కానుకను అందజేశారు. వైసిపి ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న ఏకైక నాయకుడు మన జగనన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంపీపీ అల్లూరి అనిల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ చిన్ని సత్యనారాయణ, ఎంపీడీవో ప్రమీలారాణి, మున్సిపల్ కౌన్సిలర్ మిజూరు రామకృష్ణారెడ్డి, అలవల సురేష్, చిలక యుగంధర్, కళ్యాణి వాటర్ కృపాకర్ రెడ్డి, కిన్నెరా గ్రాండ్ అధినేత నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హై స్కూల్‌కు ఉచితంగా సైన్స్ ల్యాబ్ ఏర్పాటు

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని చిల్లమానుచేను పంచాయతీలో ఉన్న ప్రభుత్వ హై స్కూల్ నకు బట్ల కనుపూరు కు చెందిన గున్నం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి సహకారంతో 10 లక్షలు విలువ చేసే సైన్స్ ల్యాబ్ పరికరాలను విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధన కోసం హై స్కూల్ నందు ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని గున్నం ట్రస్ట్ మేనేజర్ రవీంద్ర రెడ్డి తెలియజేశారు. అలాగే కంప్యూటర్లు, ఆట వస్తువులు కూడా ఇవ్వడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు మా గున్నం సేవా ట్రస్ట్ ద్వారా ఎన్నో చేసి ఉన్నామని ఇంకా చేస్తామని ఆయన తెలియజేశారు. ఓజిలి తాహసిల్దార్ లాజరస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ఇంకా దాతలు ముందుకు రావాలన్నారు . గున్నం సేవా ట్రస్ట్ వారికి ఆయన ధన్యవాదాలు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు .మండల విద్యాశాఖ అధికారిని శైలజ మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసి ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గున్నం సేవ ట్రస్ట్ వారికి ధన్యవా దములు తెలియజేస్తున్నట్లు విద్యాశాఖ అధికారిని శైలజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, ఉపా ధ్యాయులు, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, వైసీపీ నాయకులు కొండూరు దామోదర్ రాజు, నాగయ్య ,జయరామయ్య తదితరులు ఉన్నారు.

అర్చకులకు పురోహితులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కోట: కోట పట్టణ పరిధిలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా అర్చకులు పురోహితులకు శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.కోటకు చెందిన శ్రీ విజయలక్ష్మి క్లాత్ ప్యాలెస్ అధినేత జంగిట.రాంబాబు దాతత్వంతో ఈదుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధార్మిక సేవా సంస్థ ప్రతినిధి ధివి అనంతాచార్యులు మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు దాతలు సహకారం అందించడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వాకాటి కృష్ణ ప్రసాదాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు కోన సాయిబాబాస్వామి,ఆలయ కమిటీ చైర్మన్ ప్రసాద్,మురళి సాయిబాబు,చలపతి,హేమంత్,శేషాచార్యులు,వాసు,రూపేష్, సుబ్రహ్మణ్యం,శేషాద్రి,నరేష్,శివ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై రైతులకు డ్రిప్ పరికరాలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: బిందు సేద్యం చేసే రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని జిల్లా సూక్ష్మ సేద్య అధికారి జి.సతీష్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం తొట్టంబేడు మండలం శ్రీకృష్ణాపురంలో బిందు సేద్యం చేసే రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ. ఐదు ఎకరాలలోపు రైతులకు 90శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు... 55శాతం రాయితీతో స్ప్రింక్లర్లు అందజేస్తామన్నారు. ఇక ఐదు ఎకరాల పైగా ఉన్న రైతులకు 70శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు, 45 శాతం రాయితీతో స్ప్రింక్లర్లు ఇస్తామన్నారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కె. వెంకటేష్ సూక్ష్మ సేద్య ఇంజనీర్ కె.వెంకటేష్, సిగ్నెట్ కంపెనీ జిల్లా కో-ఆర్డినేటర్ డి. నరేంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్ విజయశేఖర్ బాబుకు నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో కండక్టరుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గుండె పోటుకు గురై మృతి చెందిన ఎన్. విజయశేఖర్ బాబుకు బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కాసా గార్డెన్ చర్చిలో నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈయన వెంట టీడీపీ నేతలు పాల్గొన్నారు.

జెడ్పీ స్కూల్ పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ విచ్చేశారు తరగతి గదులు క్రీడా మైదానం శిథిలావస్థలో ఉన్న ల్యాబ్ బిల్డింగును ఆమె పరిశీలించారు పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు ఈనెలాకర్ లోపు స్టడీ మెటీరియల్ అందజేస్తామని తెలియజేశారు పాఠశాల పూర్వపు విద్యార్థులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు శిధిలమైన ల్యాబ్ కూల్చివేతకు మరియు సిసి రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు పాఠశాల అభివృద్ధి కి మవంతు సహకారం అందిస్తామని పూర్వపు విద్యార్థులు జడ్పీ చైర్ పర్సన్ కు తెలియజేశారు పలువురు వైసిపి నాయకులు జెడ్పీ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ. రవూఫ్ నాయకులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ఊటుకూరు మహేంద్ర, పూర్వపు విద్యార్థులు మనపాటి రవీంద్ర బాబు, ఉమాశంకర్, దేవానంద్, సురేందర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

కామ్రేడ్ ఉద్దండి సేవలు చిరస్మరణీయం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి: భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ ఉద్దండి ఏడు మలై రెడ్డి గారు పార్టీకి,ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కా మురళి అభిప్రాయపడ్డారు. బుధవారం కామ్రేడ్ ఉద్దండి సంతాపసభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఉద్దండి ఎర్రజెండా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళడంలో ఏమాత్రం అలసత్వం వహించకుండా పోరాడారని, తడ ప్రాంతంలో పేద వర్గాల అభ్యున్నతి కోసం, భవన నిర్మాణ కార్మికుల, వీధి వ్యాపారుల సమస్యల కోసం నిరంతరం క్రుషి చేశారని వారి సేవలను కొనియాడారు. నిత్యం పార్టీ కార్యకర్తలతో ఎంతో చనువుగా, సఖ్యతగా వ్యవహరించే ఏడుమలై గారు ఇక లేరన్న చేదు నిజం పార్టీ సభ్యులను, ప్రజలను తీవ్రంగా కలచి వేస్తుందన్నారు. వారి మరణం ఈ ప్రాంత ప్రజానీకానికి, పార్టీకి తీరని లోటన్నారు. ఈ సంతాప సభలో పాల్గొన్న పలువురు వక్తలు కామ్రేడ్ ఉద్దండి గారి ఔన్నత్యాన్ని, పోరాట పటిమను గుర్తుచేసు కున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, పార్థసారథి, చిన్నిరాజ్,బాలక్రుష్ణ, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర బాబు,ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ కార్యదర్శులువినోద్,సూర్య తడ మండల కార్యదర్శి కుమార్, మనోహర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర పోటీలకు ఎంపికైన తెలుగు తేజం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని కోటపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న డి.శ్రీ విజయ శాంభవి ఇటీవల జరిగిన అంతర్ జిల్లాల అసోసియేషన్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని 600 మీటర్స్ 80 మీటర్ పరుగు పందెంలో ప్రథమ స్థానం గెలుపొందింది. మన రాష్ట్రానికి ఎంపిక కాబడిన తర్వాత త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి, అం తర్రాష్ట్ర పోటీలకు మన రాష్ట్రం తరపున బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో పాల్గొననున్నారు .ఈ సందర్భంగా సూళ్లూరుపేట కు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా రూ. 5000 లు నగదును బుధవారం ప్రోత్సాహంగా అందజేసి విజయ శాంభవిని అభినందించారు. ఈ కార్యక్ర`మంలో సేవా సమితి కి చెందిన మన్నెముద్దుల చంద్ర బాబు, శేఖర్, కోట పోలూరు ప్రధానోపాధ్యాయులు, పి.డి ,శ్రీ విజయ శాంభవి తండ్రి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల గొంతుక పార్లమెంట్లో వినిపించినందుకు ధన్యవాదాలు

విశాలాంధ్ర - తిరుపతి : తీర ప్రాంత మత్స్యకారుల గొంతుక పార్లమెంట్లో వినిపించినందుకు ధన్యవా దాలు అంటూ ఎంపీ గురుమూర్తిని కలిసిన వాకాడు మండల తీర ప్రాంత మత్స్యకారులు తిరుపతి జిల్లా వాకాడు మండలానికి చెందిన పలువురు మత్స్యకారులు తిరుపతి ఎంపీ గురుమూర్తిని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎన్నో సంవత్సరాలుగా కాగితాలకే పరిమితమైన పులికాట్ ముఖద్వారం పూడికతీత గూర్చి పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లిన తిరుపతి ఎంపీ గురుమూర్తిని దుశ్శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే తమిళనాడు మత్స్యకారులు పెద్ద బోట్లతో మా ప్రాంతాలలో చేపలు పడుతూ అడ్డుకున్న ఆంధ్ర మత్స్యకారులపై దాడులు చేస్తూ మా వలలని నాశనం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ చర్యల వలన మా జీవన గమనం అగమ్యగోచరంగా మారిందని విన్నవించారు. తుఫాను షెల్టరు, త్రాగు నీటి సౌకర్యం, రోడ్లు వివిధ సమస్యల గూర్చి ఎంపీ గురుమూర్తి దృష్టికి తీసుకు రాగా సావధానంగా విన్న ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు.

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి : ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ ఏ.ఎన్.ఎం లతో పాటూ సమా నంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆశాలను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని, అర్హత కలిగిన ఆశాలను 2వ తరగతి ఏ.ఎన్.ఎం ప్రమోషన్ ఇవ్వాలని, కరోనా టైంలో చనిపోయిన ఆశాల కుటుంబాలను ఆదుకోవాలని , ఆశాలకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించా లని, అదేవిధంగా 2006 నుండి ఈనాటి వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు అంది స్తున్న ఆశాలను ప్రభుత్వం గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా సి.హెచ్.శివకుమార్, అధ్యక్షులు హేమావతి, ప్రధాన కార్యదర్శి ఎ. చాముండేశ్వరి,కోశాధికారిగా కోలా ప్రేమ, వర్కింగ్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి (తిరుపతి), ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసన్న (గూడూరు/చింతవరం), ఉపాధ్యక్షులుగా లక్ష్మి (వెంకటగిరి) వాణి (సత్యవేడు), ఎస్. పెంచలమ్మ (చింతవరం), లీలావతి (వడమాలపేట), సహాయ కార్యదర్శులుగా మారెమ్మ (పుత్తూరు) బిందు (తిరుపతి), సుకన్య (చంద్రగిరి), నవనీత (వనమాల పేట) 13 మంది ఆఫీస్ బ్యారర్స్ గా 19 మంది కమిటీ సభ్యులుగా నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ తెలియజేశారు.

తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా మనోజ్

విశాలాంధ్ర - చంద్రగిరి : రామచంద్రాపురం మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడిగా పసుపులేటి మనోజ్ రాయల్‌ను మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి బుధవారం ప్రకటించారు. అనంతరం మనోజ్ రాయల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షుడు గా పార్టీకి రుణపడి ఉంటానని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.

నందిపాటికి ఘన సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి: చిత్తూరు టిటిడి కళ్యాణ మండపం నందు అపర ఘంటసాల బిరుదాంకితులు శ్రీ రవి నాయుడి ఆధ్వర్యంలోఆదివారం రోజున నిర్వహింపబడిన అమృత గళ మహోత్సవ కార్యక్రమమునకు తిరుపతి శ్రీ వెంకట పద్మావతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నందిపాటి చక్రపాణి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు ఆ సందర్భంగా నందిపాటి చక్రపాణి సామాజికపరంగా చేయు విశిష్టమైన సేవలను గుర్తించి ఆహూతులైన పెద్దలు వారిని ఎంతగానో కొనియాడారు నందిపాటి చక్రపాణి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు సమాజసేవచేసి తమ జీవితాలను తరింప చేసుకోవాలన్నారు అనంతరం వీరి చేతుల మీదుగా పాల్గొన్న ప్రతిభా వంతమైన కళాకారులకు బహుమతి ప్రధానం చేయించారు తదనంతరం రవి నాయుడు విశిష్ట అతిథిగా పాల్గొన్న నందిపాటి చక్రపాణిని ఘంటసాల స్మారక పురస్కారంతో ఘనంగా సన్మానించారు ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన అవార్డు అందుకున్న నేపథ్యంలో ఎందరో తిరుపతి పట్టణ ప్రముఖులు నందిపాటిని అభినందించారు

పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి -నలుగురి అరెస్టు



విశాలాంధ్ర-చిల్లకూరు: మండల కేంద్రం చిల్లకూరు మిక్సిడ్ కాలనీ శివారు ప్రాంతాల్లో పేకాట స్థావరా లపై ఎస్సై బి. గోపాల్ తమ సిబ్బందితో కలసి బుధవారం అకస్మికదాడులు చేయగా, పేకాట ఆడుతూ నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుండి15వేల12 రూపాయల నగదు, 4 మోటారు సైకిల్స్, 5 సెల్ ఫోన్లు స్వాధీనం.

తిరుపతి రూరల్ మండలంలో దారుణం...

ఓ వివాహితను నెల రోజులపాటు నిర్బంధించి అత్యాచారం

అత్యాచారం చేసిన నాగరాజును వెంటనే అరెస్టు చేయండి : దళిత నాయకులు

విశాలాంధ్ర -చంద్రగిరి : తిరుపతి జిల్లాలో దారినమైన ఘటన చోటుచేసుకుంది ఓ వివాహతను నాగరాజు అనే వ్యక్తి రెండు ప్రాంతాల్లో నిర్బంధించి నెలరోజులపాటు అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై చంద్రగిరిలో దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి వెంటనే నాగరాజుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలానికి చెందిన ఓ వివాహిత తిరుపతి లో ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తుంది. అదే మండలానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి నవంబర్ 17వ తేదీన ఆ వివాహిత పనిచేస్తున్న పాఠశాల వద్దకు వెళ్లాడు. వివాహితకు బ్యాంకులో ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి బలవంతంగా బైక్పై తీసుకెళ్లాడు. అనుమానం వచ్చిన వివాహిత నాగరాజును ప్రశ్నించడంతో నాగరాజు ఆమెపై దాడి చేశాడు . గుర్తుతెలిమి ప్రాంతానికి తీసుకెళ్లి ఓ గదిలో బంధించి ఆమెపై పదిసార్లు అత్యాచారం చేశాడు. తర్వాత పాకాల మండలం దామల్చెరువులోని ఓ ఇంట్లో నిర్బంధించారు మళ్లీ పలుమార్లు అత్యాచారం చేశాడు. వివాహిత చనిపోతానని చెప్పడంతో భయపడిన నాగరాజు ఆమెను స్వగ్రామమైన వెదురుకుప్పంలో వదిలి వెళ్లాడు. మానసికంగా కృంగిపోయిన వివాహిత ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు అడ్డుకుని ధైర్యం చెప్పారు. గ్రామస్తుల సహకారంతో తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేశారు ఎస్పీ దిశ పోలీసులకు కేసును బదిలీ చేశారు.అయితే దిశా పోలీసులు నిర్లక్ష్యం చెబుతున్నారని దళిత ఐక్యవేదిక నాయకులు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. డి.ఎస్.పి రామరాజును ఎన్నిసార్లు కలిసి న్యాయం చేయాలని కోరిన పట్టించుకోలేదని దళిత ఐక్యవేదిక అధ్యక్షులు జయరాం, హరి లు పేర్కొన్నారు. వెంటనే నాగరాజుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అరెస్ట్ చేయాలని దళిత ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పోలీసులు ఎంతవరకు స్పందిస్తారో వేచి చూడాలి మరి..